చరిత్ర అంతటిలో దేవుడు ప్రతి వ్యక్తికి తన నిత్యత్వ రక్షణప్రణాళికను అంగీకరించుటకు అవకాశమును యిచ్చి యున్నాడు. అనేకులు దానిని తిరస్కరించి నిత్యము బాధను అనుభవించుచూ యున్నారు.

యేసు క్రీస్తును నీ స్వంత రక్షకునిగా అంగీకరించుటయే నీవు నీ జీవిత కాలములో గుర్తించదగిన నిర్ణయమై యున్నది. నరకమునకు అప్పగించబడుటకు బదులుగా ఇపుడు నీవు ప్రభువైన యేసుక్రీస్తుతో నిత్యత్వమును గడపనై యున్నావు. నీవు జీవించు జీవితము వ్యర్థముకాదు. శాశ్వతమైన ఫలితములతో జీవించుటకు నీకొక కారణమున్నది. నీ యందున్న ఖాళీని ఆయనతో నింపబడుతున్నది.

యేసు క్రీస్తు నందున్న నీ నూతన జీవితము సాతానుడు కూడా ఎఱిగి యున్నాడు. దేవుని రక్షణను తిరస్కరించవలెననెడి సాతాను కోర్కె ఇంక నెన్నటికిని ఫలింపనేరదు. ఏది ఏమైనప్పటికిని, నీవు దేవునికి సమీపముగా నుండుటకు ఎదగకుండగను, నీ జీవితానికి దేవుని చిత్తము నెరవేర్చబడకుండగను వాడిప్పుడు తనకున్న అన్ని శక్తులను ప్రయోగిస్తాడు.

యేసు క్రీస్తు నందు నీ నూతన జీవితమును ప్రారంభించుటకు సహాయపడునట్లుగా ఈ శిష్యరికపు పాఠములు రూపొందించబడినవి. దేవునితో నీకున్న సంబంధ మెట్టిదో గ్రహించుటకు ఆయనతో సంభాషించుటెట్లో, నీ జీవితానికి బైబిలు మూల సూత్రములనెట్లు అన్వయింపచేసుకోవాలో, దేవుని కృప ద్వారా నీ జీవితమెట్లు ప్రభావిత పరచు సాక్ష్యము కల్గియుండాలో తెలియ చేయుటకు ఇవి సహాయపడతాయి.

ఇప్పుడే నీవు రక్షింపబడినను, రక్షింపబడి క్రైస్తవ జీవితము నందు సంవత్సరములుగా జీవించు చున్నప్పటికిని ఈ సూత్రములను అర్థము చేసికొనుట ద్వారా నీ జీవితానికి స్థిరమైన పునాదిని వేసికొనుటకు సహాయపడును. అట్టిది ప్రభువైన యేసు క్రీస్తునందు విజయోత్సవ జీవితముతో ఆనందించుటకు నేర్చుకొనగలవు. ప్రభువైన యేసు క్రీస్తు యొక్క కృపయందును జ్ఞానమందును నీవు ఎదుగుటకు ఈ పాఠములు సహాయపడగలవని మా నమ్మకమైన ప్రార్థన.

## దేవునితో నా నూతన సంబంధ మేమిటి ?

యేసు క్రీస్తును నీ స్వంత రక్షకునిగా నమ్ముటకు నీవు గైకొనిన నిర్ణయము జీవితములో నీవెన్నడును చేయలేని ఉన్నత నిర్ణయము. అయినప్పటికిని నీ జీవితములో ఏమి జరిగినదో తెలిసికొనుట ఒక నిజ గుర్తింపు. అది అసాధారణమైనది. నీవు నిత్య జీవమును పొందుకున్నపుడు ఏమి జరిగినదో దేవునితో నీకున్న ప్రాథమిక సంబంధము ఎట్లు ప్రభావితం చేయబడినదో క్లుప్తముగా వివరించుటయే ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము.

1. ఈ లోకమునందు రెండే రెండు ఆత్మీయ కుటుంబములున్నవి. ఎ) సాతాను కుటుంబము, బి) దేవుని కుటుంబము.

ఎ) సాతాను కుటుంబము

1. యోహాను 8 : 44 ప్రకారము – "ఎవరికైతే సాతానుడు తండ్రిగా ఉన్నాడో అట్టి వారిని గూర్చి మాట్లాడు చున్నది. యోహాను 8 : 38 కూడా చూడండి.
2. భౌతిక (శారీరక) సంబంధమైన తండ్రి ద్వారా జన్మించిన నీవు ఈ కుటుంబమునకు చెందినవాడవు.

   అట్టి తండ్రి ఆదాము నుండి సంక్రమించినవాడే. ఆది 5 : 3 ప్రకారము ఆదాము ద్వారా సంక్రమించబడినవారు. ఆదాము యొక్క పోలిక చొప్పునను ఆయన స్వారూప్యమందును పుట్టినవారు. ఆయనే పడిపోయిన పాపి. (ఇష్ట పూర్వకముగా ఏదేను తోటలో దేవునికి అవిధేయులగుటకు నిర్ణయించు కొనుటను బట్టి మానవ జాతిలోనికి పాపమును ప్రవేశ పెట్టి యున్నాడు.
3. నీవు నీ తండ్రియైన ఆదాము ద్వారా పాపపు స్వభావమును సంక్రమింప చేసికొనియున్నావు. రోమా 5 : 12. "ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" – 12వ వచనము.

4. రోమా 5 : 12 పాప ఫలితము నిన్ను మరణమునకు అప్పగించినదని కూడా తెలియచేయు చున్నది. (నిత్యత్వమైన ఎడబాటు) "దేవుని నుండియు ఆయన యందు నమ్మిక యుంచిన వారందర నుండి"

ఎ) రోమా 6 : 23 "పాపమునకు వచ్చు జీతము మరణము".

బి) 1 కొరింథీ. 15 : 22 "...... ఆదాము నందు అందరూ మరణించిరి".

బి) దేవుని కుటుంబము

1. 1 యోహాను 1 : 12–13 "తన్ను ఎందరంగీకరించిరో (యేసుక్రీస్తును నీ రక్షకునిగా నమ్ముట

– అది నీ నిర్ణయము) వారికందరికిని, (దేవుని కుటుంబములోనికి నీ ప్రవేశము) దేవుని పిల్లలగుటకు అధికార మిచ్చెను". 12వ వచనము "తన నామమునందు విశ్వాసముంచిన వారికి సహితము". "వారు దేవుని వలన పుట్టిన వారేగాని, రక్తము వలన నైనను, శరీరేచ్ఛల వలనైనను, మనుష్యేచ్ఛవలనైనను పుట్టిన వారు కారు. (అది శరీర సంబంధమైన పుట్టుక కాదు). దేవుని వలన పుట్టిన వారు. (ఇది ఆత్మీయ పుట్టుక) 13వ వచనం.

2. నీవు కూడా దేవుని కుటుంబములోనికి పుట్టుక ద్వారా ప్రవేశింప గలవు. కాని ఇది నీ పరలోకపు తండ్రి ద్వారా జరిగే ఆత్మీయ పుట్టుక. యోహాను 3 : 3.
3. యోహాను 3 : 3 "యేసు వారితో చెప్పెను, మరలా మరలా చెప్పు చున్నాను. ఒక మనుష్యుడు తిరిగి జన్మించితేనే గాని వాడు దేవుని రాజ్యమును చూడలేడని మీతో చెప్పు చున్నాను. (నీ మొదటి పుట్టుక భౌతిక సంబంధమైనది. నూతన జన్మ ఆత్మీయమైనది).
4. శారీరక సంబంధమైన పుట్టుక ఎట్లు నిన్ను నీ తండ్రి కుటుంబము నందు చేర్చినదో అట్లే నూతన జన్మనిన్ను దేవుని కుటుంబము నందు చేర్చినది. ఆత్మీయ పుట్టుక ద్వారా నీవు ఇప్పుడు దేవుని కుమారుడవు.
5. నీ నూతన జన్మను బట్టి నీవిపుడు దేవుని యొక్క దైవ స్వభావమును సంక్రమింప చేసుకున్నావు. నీకిప్పుడు నిత్య జీవమున్నది.

యోహాను 6 : 47 "నేను మీతో చెప్పుచున్నాను, మరలా, మరలా చెప్పుచున్నాను. నాయందు విశ్వాసముంచువాడే (ప్రస్తుకాలము : భూత కాలము) నిత్య జీవము కలవాడు".

యోహాను 3 : 36 "కుమారునియందు విశ్వాసముంచు వాడే (భూత కాలము) నిత్య జీవము కలవాడు : కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు కాని దేవుని ఉగ్రత వాని మీద నిలచియుండును".

1 యోహాను 5 : 12 "దేవుని కుమారుని అంగీకరించువాడు (భూతకాలము) జీవము కలవాడు. దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవము లేనివాడు".

2. **దేవుని కుటుంబము నందుండుటను బట్టి నీవు సాతాను కుటుంబము నుండి వేరు చేయబడియున్నావు:**

ఎ) నీ శరీరము ఇపుడు పరిశుద్ధాత్మకు ఆలయమై (నివాస స్థలమై) ఉన్నది. దేవుని యొక్క పరిశుద్ధాత్మ నీయందు నివసించు చున్నది. 1 కొరింథీ 6 : 19.

బి) 2 కొరింథీ 6 : 14–18 ప్రకారము "విశ్వాసి అవిశ్వాసితో (తప్పిపోయిన వారితో) విజ్జోడుగా ఉండవద్దని ఆదేశించు చున్నది" (వ్యత్యాసము కలిగి యుండవలెనని).

సి) నీవు నూతన జీవితము నందుండునట్లుగా దానిని సంపూర్ణముగా (తేటగా) సమీకరించడమైనది. 2కొరింథీ 5 : 17 "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి. పాతవి గతించెను. ఇదిగో సమస్తమును క్రొత్తవాయెను".

3. ఇపుడు దేవునితో నీకున్న సంబంధమేమిటి ?

ఎ) ఆయన నీ పరలోకపు తండ్రి. నీవాయన కుమారుడవు. 1 యోహాను 2 : 1 "నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయు చున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు.

బి) నీవిపుడు రక్షించబడియున్నావు. ఇంకెన్నటికిని దేవుడు నిన్ను పాపిగా పరిగణించడు. ఆయన నిన్ను ఒక కుమారునిగానో, కుమార్తెగానో సంబంధము కల్గియుండును.

సి) అట్టి సంబంధము భూసంబంధమైన కుమారునికి/కుమార్తెకు తండ్రితో గల సంబంధము ద్వారా చిత్రీకరించదగును.

1. యోగ్యుడైన తండ్రి తన కుమారుని యెడల శ్రద్ధ వహించును మరియు ప్రేమించును. 1 పేతురు 5 : 7.
2. యోగ్యుడైన తండ్రి తన కుమారుని కాపాడును. మత్తయి 18 : 6.
3. యోగ్యుడైన తండ్రి తన కుమారుని అవసరములను తీర్చును. ఫిలిప్పీ 4 : 19.
4. యోగ్యుడైన తండ్రి తన కుమారునికి బోధించును మరియు నడిపించును. యోహాను 14:26.
5. యోగ్యుడైన తండ్రి తన కుమారునికి సహాయపడును. కీర్త 46 : 1.
6. యోగ్యుడైన తండ్రి తన కుమారుని ఉత్సాహ పరచును. ఫిలిప్పీ 4 : 13.
7. యోగ్యుడైన తండ్రి తన కుమారుని క్రమపరచును. హెబ్రీ 12 : 5-11.
8. యోగ్యుడైన తండ్రి తన కుమారునికి ఆహారము నిచ్చును. మత్తయి 4 : 4.
9. యోగ్యుడైన తండ్రి తన కుమారుని ప్రణాళిక కల్గియుండును. రోమా 8 : 28-29.

డి) ఏ మంచి తండ్రియూ ఉద్దేశ్యపూర్వకముగా తన కుమారుని గాయపరచునటువంటి వాటిని చేయడు. పరిపూర్ణ వ్యక్తిగా ఎదుగుటకు సహాయపడువాటిని మాత్రమే తండ్రి జరిగించును. మీ పరలోకపు తండ్రి కూడా ఆ రీతిగనే నడిపించును. ఆయన మార్గములు మాత్రమే సంపూర్ణమైనవి.

శారీరక సంబంధమైన తండ్రులు కొన్ని సందర్భములలో పొరపాటు చేయునట్లుగాక పరలోకపు తండ్రి తన పిల్లలను నడిపించుటలో ఎట్టి పొరపాటును చేయడు.

మత్తయి 7 : 11 "మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి ఈవుల నియ్యనెరిగి యుండగా పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగు వారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి ఈవుల నిచ్చును.

4. నీ ఆత్మీయ పుట్టుక సమయమందు నీ శారీరక స్వభావము దూరపరచబడలేదు.

ఎ) నీవు ఇంకను జీవించి యుంటివిగాన ఇది సహజమే.

బి) ఇపుడు నీవు రెండు స్వభావములను కల్గియున్నావు.

1. పాత స్వభావము : భౌతిక మరియు పాప స్వభావములు ఆదాము రూపమునందు.
2. క్రొత్త స్వభావము : దేవుని స్వారూప్యములో ఆత్మీయమైనది మరియు సంపూర్ణమైనది.

సి) రెండు స్వభావాలు నిరంతరము కల్గి ఉండుము. నీవు దేనినైతే ఎక్కువగా పోషించి బలపరుస్తావో అది నిన్ను తన స్వాధీనమందుంచు కొనును.

1. కొలొస్సై. 3 : 5-10
2. 2 కొరింథీ. 4 : 14-18

5. ప్రాథమిక ప్రశ్నలు :

ఎ) నేను రక్షింపబడిన తరువాత పాపము చేస్తానా ?
అవును నీవింకను నీ పాత పాప స్వభావమును కల్గియున్నావు. రోమా 7 : 25
(శరీర సంబంధి లేక ప్రాచీన పురుష స్వభావము)

బి) నా తండ్రితో నాకున్న సంబంధమును నా పాపమెట్టి ప్రభావము చూపును ?
దేవుడు నిన్ను తన కుటుంబము నుండి త్రోసివేయడు కాని నీవు పాపము చేసినపుడు కుమారునిగా నిన్ను క్రమపర్చును.

హెబ్రీ 12 : 5-11 మనము పాపము చేసినపుడు మన పరలోకపు తండ్రితో మన సహవాసము తెగిపోవును
కాని మన సంబంధము అట్లే యుండును. 1 యోహాను 1 : 9.

ప్రశ్నావళి

పేరు : ____________

1. ఆత్మీయ సంబంధమైన నీకుగల ఇద్దరు తండ్రులు ఎవరు ?

2. ఒక వ్యక్తి ఏ విధముగా సాతాను కుటుంబమునందు ప్రవేశించగలడు ?

3. ఒక వ్యక్తి ఏ విధముగా దేవుని కుటంబము నందు ప్రవేశించగలడు ?

4. శారీరక లేక మొదటి పుట్టుక తరువాత ప్రజలు మరణమునకు ఎట్లు అప్పగించబడు చున్నారు ?

5. నిత్య జీవమును నీకు వాగ్దానము చేయు మూడు వచనములను వ్రాయుము.

6. దేవుని కుటుంబము నందున్న క్రైస్తవునికి, సాతాను కుటుంబము నందున్న క్రైస్తవేతరునికి కలుగచేయు వ్యత్యాసమును రెండు సంగతుల ద్వారా తెలియచేయుము.

7. దేవుని బహుమానమైన నిత్య జీవమును నీవు పొందుకొని యున్నావు గాన ఆయన ఇప్పుడు ---------------------- కంటే తన ----------------- గా నిన్ను నడిపించును.

8. భూ సంబంధమైన తండ్రి కుమారుల సంబంధమువలె దేవునితో నీకుగల నూతన సంబంధమును నీవు చూడగలవు. ఒక బిడ్డగా దేవుడు నీ యెడల చూపు 9 మార్గముల జాబితాను ఈ క్రింద వ్రాయుము.

ఎ)

బి)

సి)

డి)

ఇ)

ఎఫ్)

జి)

హెచ్)

ఐ)

9. ఇపుడు నీవు కలిగియున్న రెండు స్వభావములను వివరించుము.

ఎ)

బి)

10. ఒక స్వభావమును అధిగమించే మరియొక స్వభావమునకు గల కారణమును తెలియ చేయుము.

11. క్రైస్తవుడు ఒక ప్రత్యేకమైన పాపములో కొనసాగుటకు నిర్ణయించుకున్నపుడు తాను దేవుని నుండి దేనిని కోరుకొనును ?

12. 1 యోహాను 1 : 9 ప్రకారము మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన మన ------------------- సమస్త దుర్నీతి నుండి మనలను ----------------- చేయును.

13. ఈ పాఠము యొక్క ప్రధానోద్దేశ్యమును వివరించుము.

14. ఈ క్రింది కంఠత వాక్యములను వ్రాయుము (వెనుక వైపు).
1 యోహాను 1 : 9 యోహాను 3 : 3 రోమా 5 : 12.

తప్పొప్పులను గుర్తించుము :

15. సర్వమానవాళి విశాలమైన దేవుని కుటుంబములో భాగమై యున్నారు. ( )
16. సర్వ మానవాళి పరలోకమునకు తమ మార్గమును సంపాదించు కొనవలసి యున్నది. ( )
17. మానవులందరు వారెన్నుకొను ఏ మార్గము నంద్రైనను చేర వచ్చును. ( )
18. పాపముకు ఒక అంశమున్నట్లయితే దానిని ఇతర మనుష్యునితో గాని, సంఘ నాయకునితో గాని ఒప్పుకొనవలసి యుండును. ( )

ఈ పాఠమును గూర్చి గాని మరి ఏ ఇతర విషయములను గూర్చిగాని నీకున్న సందేహములను ఈ క్రింద వ్రాయుము.

ఈ క్రింది వానిలో నొక దానిని గుర్తించుము.

( ) నేను రక్షింపబడి యున్నానని నేనెరుగుదును.
( ) నేను రక్షింపబడ లేదు.
( ) ఖచ్చితముగా చెప్పలేను.

నీ పాపముల నిమిత్తమై నీవెందుకు పశ్చాత్తాప పడలేదో, నీ ఆత్మను నరకము మరియు నాశనము నుండి రక్షించుమని యేసుక్రీస్తును నీవెందుకు అడుగక పోవుటకు గల కారణములను ఈ క్రింది ఖాళీయందు తెలియచేయుము.

రక్షణను గూర్చి నీకు గల సందేహములను ఈ క్రింది ఖాళీ యందు తెలుపుము.